నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

బుధవారం 25 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 25, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 12




భూపాలపల్లి రెస్క్యూ స్టేషన్‌లో దివ్యాంగుల, మోడల్ పోలింగ్ కేంద్రం



ఏటూరునాగారం: రావణాసుర ప్రతిమను దహనం చేస్తున్న నిర్వాహకులు

- అట్టహాసంగా సాగిన రామ్‌లీల
- పలుచోట్ల 'రావణాసుర' దహనం
- ఆకాశంలో తారాజువ్వల కనువిందు
- అలరించిన కళాకారుల ఆటపాటలు
- జనంతో కిక్కిరిసిన మైదానాలు
- ఆలయాల్లో జమ్మి చెట్లకు, ఆయుధ పూజలు
- వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర
- దేవీ నవరాత్రి ఉత్సవాలు పరిసమాప్తం

## జిగేల్.. జిగేల్

### మిన్నంటిన దసరా వేడుకలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దసరా వేడుకలు అంబరాన్నంటాయి. రామ్‌లీల కార్యక్రమాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పలుచోట్ల రావణాసుర ప్రతిమలను దహనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి. తారాజువ్వల వెలుతురులో మైదానాలన్నీ మిరుమిట్లు గొలిపాయి. లక్షలాది మంది ప్రజలు పాల్గొని వేడుకలను తిలకించారు. విజయదశమి వేడుకల్లో భాగంగా ఆలయాలు, వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన జమ్మిచెట్ల వద్ద పూజలు చేశారు. పాలపిట్ట దర్శనం అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుని..అలయ్‌బలయ్ తీసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో సిబ్బంది ఆయుధ పూజ చేశారు. దేవీనవరాత్రోత్సవాలు పరిసమాప్తం కాగా చివరి రోజు దుర్గాదేవి శోభాయాత్ర వైభవంగా నిర్వహించి నిమజ్జనం చేశారు. - నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 24

లోపలి పేజీల్లో



వెంకటాపూర్: జమ్మిచెట్టు వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

| భూపాలపల్లిలో పోలింగ్ కేంద్రాలు | ఓటర్లు |
|---|---|
| 317 | 2,68,023 |

ఎస్‌సీసీ, వీసీటీ, ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్ టీమ్‌ల ఏర్పాటు

# ఎన్నికలకు సన్నద్ధం



- ప్రత్యేకంగా మహిళా, దివ్యాంగుల, యూత్ పోలింగ్ కేంద్రాలు
- నియోజకవర్గంలో రెండు చెక్‌పోస్టుల ఏర్పాటు
- పోస్టల్ బ్యాలెట్లు, ఎన్నికల సామగ్రి సేకరణపై ప్రత్యేక దృష్టి

అసెంబ్లీ ఎన్నికలకు జయశంకర్ జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. భూపాలపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లతో ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారి పలు దఫాలు సమావేశాలు నిర్వహించారు. నియోజకవర్గంలో 317 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 2,68,028 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రత్యేకంగా మహిళా, దివ్యాంగులు, యువత కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దివ్యాంగులు, 87 ఏండ్లు దాటిన వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మద్యం, డబ్బు సరఫరాను అరికట్టేందుకు నియోజకవర్గంలో రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.

- జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ)

దివ్యాంగులు, 80 ఏళ్లు దాటిన వారికి బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం

2

## కనులపండువగా తెప్పోత్సవం

- భద్రకాళీ చెరువులో హంసవాహనంపై అమ్మవారి ఊరేగింపు
- వైభవంగా భద్రకాళీ-భద్రేశ్వరుల కల్యాణోత్సవం
- ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు పరిసమాప్తం

8



భద్రకాళీ చెరువులో హంస వాహనంపై భద్రకాళీ అమ్మవారి ఊరేగింపు

## నాగజ్యోతి గెలుపు ప్రతి ఒక్కరి బాధ్యత

- గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలి
- అధిష్ఠానం నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలి
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలుపునకు పునాది
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు
- ములుగులో పార్టీ కార్యాలయం ప్రారంభం
- పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి, కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్

7



ములుగు జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీనర్సింహారావు, బడే నాగజ్యోతి, పక్కన ప్రజాప్రతినిధులు, నాయకులు